*I congragulate all the staff members in your departments for having organized several programs in connection with World Breast feeding Week during this year 2009.This is well appreciated by the World federation for breast feeding promotion and a special certificate of participation is being awarded to NRI Medical College and NRI College of Nursing amongst others. Congratulations to all the members of the team and staff members who made it a successful program which was well organised.*

*Dr.K.Anji Reddy*

*Dean::NRIMC & GH*



# ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి



తల్లిపాల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరిస్తున్న వైద్యులు

**చినకాకాని (గ్రామీణమంగళగిరి), న్యూస్‌టుడే:** తల్లి పాలు బిడ్డకు చాలా శ్రేష్టమని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను ఇవ్వాలని ఎన్నారై ఆసుపత్రి వైద్యురాలు డాక్టరు శోభామోహన్ పేర్కొన్నారు. చినకాకాని ఎన్నారై ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ముర్రుపాలే బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా అని చెప్పారు. శ్వాసకోశ వ్యాధులు, అతిసారం నుంచి బిడ్డలను కాపాడుకోవచ్చని తెలిపారు. నర్సింగ్ కళాశాల అధ్యాపకురాలు అత్తోట సునీత మాట్లాడుతూ తల్లిపాలు తాగటం వల్ల బిడ్డలకు చాలా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని, తద్వారా శిశు మరణాలు తగ్గించవచ్చని చెప్పారు. తల్లిపాల ప్రాముఖ్యం వివరిస్తూ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. చిన్నపిల్లల వైద్య విభాగ వైద్యులు డాక్టరు విఠల్, డాక్టరు కృష్ణమూర్తి, కిరణ్మయి, నర్సింగు కళాశాల సిబ్బంది, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

**పెనుమాక (తాడేపల్లి):** మండలంలోని పెనుమాక గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు గ్రామసెక్టార్ నేతృత్వంలో సోమవారం ఉదయం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ జరిగింది. సర్పంచి కళ్ళం పానకాలరెడ్డి ప్రారంభించారు. తల్లిపాలు లేక ఏటా ప్రపంచంలో 10 లక్షలమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచి పానకాలరెడ్డి చెప్పారు. ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ కె.సాయికుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

**పెదపాలెం (దుగ్గిరాల):** తల్లిపాలు ఎంతో ఆరోగ్యదాయకమని పెదపాలెం సర్పంచి కొలకలూరి మరియమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రమాప్రభ అన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ఈమని సెక్టారులోని పెదపాలెంలో గ్రామస్థాయి కార్యక్రమం జరిగింది. హెచ్‌ఎం జి.గీతాలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామంలో నిర్వహించిన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బలవర్థక ఆహారం ఎంతో అవసరం

స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పౌష్టికాహారం, ఆరోగ్య దినోత్సవాన్ని పాటించారు. సీడీపీవో వీరభద్రరావు, 104 సిబ్బంది గర్భిణులకు, బాలింతలకు బరువులు తీయంచడం, ఎత్తుకొలవడం ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు, మూడేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా బలవర్థక ఆహారాన్ని పంపిణీ చేశారు. విజయలక్ష్మి, కన్నమ్మ, వెంకటేశ్వరమ్మ, కమలకుమారి పాల్గొన్నారు.

# సమతులాహారంతో ఆరోగ్యం

**చినకాకాని (గ్రామీణమంగళగిరి):** సమతులాహారం తీసుకోవటం ద్వారా గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని ఎన్నారై ఆసుపత్రి చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టరు శోభామోహన్ పేర్కొన్నారు. మండలంలోని చినకాకాని ఎన్నారై ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సమతులాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ జాస్మిన్ డెబోరా, వైస్‌ప్రిన్సిపల్ అత్తోట సునీత, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ హైమావతి, నర్సింగ్ అధ్యాపకురాలు ఏంజెలిన్, డాక్టర్ పరశురామయ్య, డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ కృష్ణమూర్తి, వైద్య, నర్సింగు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శన పరిశీలిస్తున్న ఎన్నారై ఆసుపత్రి వైద్యులు